ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

ఆదివారం 12, ఏప్రిల్ 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :206 | పేజీలు :4 | వెల. 3/-



# ఎస్పీ దూకుడు..!

- మహబూబాబాద్ పోలీసింగ్‌లో సరికొత్త అధ్యాయం
- ఎస్పీ శబరిష్ మార్క్ అడ్మినిస్ట్రేషన్!
- ఖైదీలకు వణుకు.. ఖాకీలకు హెచ్చరిక:
- జిల్లాలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం!
- మత్తు వదిలిస్తున్నారు.. శాంతిని నెలకొల్పుతున్నారు
- రూల్ ఈజ్ రూల్.. తప్పు చేస్తే ఎవరికైనా శిక్షే
- జిల్లా ఎస్పీ కఠిన నిర్ణయాలు!

మహబూబాబాద్ జిల్లాలో ఖాకీలు సరికొత్త పంథాలో దూసుకుపోతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడని ఎస్పీ శబరిష్, జిల్లాను నేరరహితంగా మార్చడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. అటు గంజాయి ముఠాల వెన్నులో వణుకు పుట్టిస్తూ.. ఇటు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సొంత సిబ్బందిపై కూడా ఉక్కుపాదం మోపుతూ 'రూల్ ఈజ్ రూల్' అని నిరూపిస్తున్నారు. హోంగార్డు నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ఎవరికైనా ఒకటే రూల్ వర్తింపజేస్తూ శాఖలో జవాబుదారీ తనాన్ని పెంచుతున్నారు. నేరస్తులకు భయం.. సామాన్య ప్రజలకు భరోసా! ఇదే ఇప్పుడు మహబూబాబాద్ జిల్లా పోలీసింగ్ నినాదం. జిల్లా ఎస్పీగా శబరిష్ బాధ్యతలు చేపట్టాక పోలీస్ యంత్రాంగం సరికొత్త రూపురేఖలను సంతరించుకుంది. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై యుద్ధం ప్రకటించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ నిబంధనను కఠినతరం చేస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారు.

— వరంగల్ క్రైమ్ బ్యూరో , ప్రభాత గమనం

2

- నేరస్తులకు భయం.. ప్రజలకు భరోసా!
- స్పీడ్ పెంచిన ఎస్పీ: నేర రహిత జిల్లానే లక్ష్యం!
- నిఘా నేత్రం.. పోలీసుల శక్తివంతం!



3

## ఘనంగా పూలే జయంతి

- ఘన నివాళులర్పించిన ప్రముఖులు
- పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు

# ఎంజీఎంలో వ్యసన విముక్తి కేంద్రం

- ఏర్పాట్లు, వైద్యసేవలను పరిశీలించిన హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, సీపీ
- బాధితులకు మార్గదర్శక కౌన్సెలింగ్

**హనుమకొండ, ప్రభాతగమనం:**

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వ్యసన విముక్తి కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద, సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. వ్యసనాల నుంచి బయటపడేందుకు బాధితులకు అవసరమైన మానసిక ధైర్యం కల్పించేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అలాగే, వ్యసన విముక్తి కేంద్ర సేవలను మరింత మెరుగుపరచి, బాధితులకు సమగ్ర సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రంలో చేరే ప్రతి బాధితునికి నిరంతర వైద్య పర్యవేక్షణతో పాటు మానసిక సహాయం అందించాలని సూచించారు. కార్యక్రమంలో



ఎంజీఎం సూపరింటెండెంట్ డా.హరిచంద్రారెడ్డి, హనుమకొండ డీఎంహెచ్ఓ డా. అప్పయ్య, కేఎంసీ ప్రిన్సిపాల్ డా. సంధ్యారాణి, మానసిక వైద్య నిపుణులు డా. మురళీకృష్ణ, డా. అశ్విన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం
12.04.2026
www.prabhatagamanam.com
PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

# ఎస్పీ దూకుడు..!



- మహబూబాబాద్ పోలీసింగ్‌లో సరికొత్త అధ్యాయం
- ఎస్పీ శబరిష్ మార్క్ అడ్మినిస్ట్రేషన్!
- ఖైదీలకు వణుకు.. ఖాకీలకు హెచ్చరిక:
- జిల్లాలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం!
- మత్తు వదిలిస్తున్నారు.. శాంతిని నెలకొల్పుతున్నారు
- రూల్ ఈజ్ రూల్.. తప్పు చేస్తే ఎవరికైనా శిక్షే
- జిల్లా ఎస్పీ కఠిన నిర్ణయాలు!



**వరంగల్ క్రైమ్ బ్యూరో , ప్రభాత గమనం :**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పుడు సరికొత్త పంథాలో దూసుకుపోతోంది. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా,అటు నేరస్తుల పాలిట సింహస్వప్నంగా..ఇటు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందికి హెచ్చరికగా జిల్లా ఎస్పీ శబరిష్ తీసుకుంటున్న నిర్ణయాలు సంచలనం సృష్టిస్తున్నాయి. హోంగార్డు నుంచి అడిషనల్ ఎస్పీ వరకు..'తప్పు చేస్తే శిక్ష తప్పదు'అనే సంకేతాన్ని పంపిస్తూ శాఖను గాడిలో పెడుతున్నారు.

## గంజాయి రహిత జిల్లానే లక్ష్యం..!

జిల్లాలో యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి మహమ్మారి పై ఎస్పీ శబరిష్ యుద్ధం ప్రకటించారు.సరిహద్దు ప్రాంతాల నుండి జిల్లాలోకి గంజాయి రాకుండా చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచారు. కేవలం రవా ణా చేసే వారిని మాత్రమే కాకుండా,దీని వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకుని జైలుకు పంపుతు న్నారు.గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని గ్రామాల్లో అవగాహన కల్పిస్తూనే, మరోవైపు ఉక్కుపాదం మోపుతున్నారు.

## సీసీ కెమెరాల నీడలో జిల్లా..!

నేరాల నియంత్రణలో సాంకేతికతను జోడించడంలో ఎస్పీ ప్రత్యేక చొరవ చూపుతున్నారు."నేను సైతం"కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నారు.ప్రతి చిన్న గల్లీ నుంచి మెయిన్ రోడ్ల వరకు పోలీసు నిఘా ఉండేలా పర్యవేక్షిస్తున్నారు.దీనివల్ల దొంగతనాలు,దౌర్జ న్యాలకు పాల్పడే వారు కెమెరాలకు చిక్కుతామనే భయంతో వెనకడుగు వేస్తున్నారు.

## సొంత సిబ్బందికైనా 'నో ఎగ్జంప్షన్'

అవినీతికి ఆస్కారం లేకుండా,పారదర్శకమైన పోలీసింగ్‌ను ఎస్పీ అమలు చేస్తున్నారు.శాఖలో ఉంటూ అక్రమాలకు పాల్పడినా లేదా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా సదరు అధికారుల పై తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. హోంగార్డ్ నుండి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు ఎవరైనా సరే,నిబంధనలు అతి క్రమిస్తే సస్పెన్షన్ వేటు వేయడానికి వెనకాడటం లేదు. ఈ కఠిన నిర్ణయాల వల్ల పోలీస్ శాఖలో జవాబుదారీతనం పెరిగింది.




## ప్రజల ఎస్పీ.. ఫ్రెండ్లీ పోలీసింగ్..!

ఒకవైపు కఠినంగా ఉంటూనే,మరోవైపు ప్రజలకు చేరువయ్యేలా"ఫ్రెండ్లీ పోలీసింగ్"ను ప్రోత్సహిస్తున్నారు.సామాన్యులు తమ సమస్యలను నేరుగా చెప్పుకునేలా గ్రీవెన్స్ డేలను సమర్థవంతంగా నిర్వహిస్తు న్నా రు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా కింది స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మొత్తానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ మార్క్ పోలీసింగ్ జిల్లాలో పెను మార్పులకు శ్రీకారం చుట్టింది.నేరస్తులకు భయం,ప్రజలకు భరోసా కల్పిస్తూ ఆయన సాగిస్తున్న ఈ ప్రస్థానం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోంది...



## హెల్మెట్ నిబంధన.. ప్రాణ రక్షణే ధ్యేయం.!

కేవలం చలాన్ల కోసమే కాకుండా,వాహనదారుల ప్రాణాల రక్షణ కోసం హెల్మెట్ నిబంధనను జిల్లాలో కఠినతరం చేశారు.రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలను తగ్గించేందుకు పోలీసు యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో మోహరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానాలు విధిస్తూనే,హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తున్నారు.

# చదువుతోనే సామాజిక విముక్తి

- సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి
- ఉప్పరపల్లిలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



కేసముద్రం ఏప్రిల్ 11(ప్రభాత గమనం): మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ సునీత మాట్లాడుతూ.. భారతదేశంలో విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కుల వి వక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం అజరామరమన్నారు. ముఖ్యంగా స్త్రీ విద్య కోసం పూలే దంపతులు పడిన శ్రమ నే టి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. "చదువు లేకపోతే తెలివి నశి స్తుంది.. తెలివి లేకపోతే నీతి తప్పుతుంది" అన్న పూలే సూక్తిని ప్రతి ఒక్కరూ గు ర్తుంచుకోవాలని ఆమె కోరారు. బహుజన బిడ్డలు విద్యావంతులై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయడమే పూలేకు ఇచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. పూలే ఆశయాలను గ్రామగ్రామాన తీసుకెళ్లి,ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరా రు. ఈ ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, వార్డ్ సభ్యులు జెనిగల అనిల్, రాజబోయిన శ్రీను, తండ సంపత్, మంద ప్రవీణ్, రాజు, బాల కుమార్, బండారు గోపీనాథ్, కట్టయ్య, విజెందర్, వెంకటేశ్వర్లు, సుగుణ, లావణ్య, సునీత పాల్గొన్నారు.



## పూలే ఆశయ సాధనే లక్ష్యం కావాలి

**: USFI రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ శాంతికుమార్**

డోర్నకల్/గార్ల, ఏప్రిల్ 11, ప్రభాతగమనం : "విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, విలువలతో కూడిన జీవనాన్ని గడుపుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి" అని USFI రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళోత్ శాంతికుమార్ పిలుపునిచ్చారు. డోర్నకల్, గార్ల మండలాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు చదువు అనేది కొద్దిమందికి మాత్రమే పరిమితమైన తరుణంలో, అణగారిన వర్గాలకు విద్యను చేరువ చేసేందుకు పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. నేడు విద్య అందరికీ హక్కుగా మారిందంటే అది పూలే కృషి ఫలితమేనని అన్నారు. మనిషి విలువ కులంలో లేదు, అతను పంచుకునే మానవత్వంలో ఉంది" అని స్పష్టం చేస్తూ, మహిళా విముక్తి మరియు సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనికోరారు.పూలే ఆశించిన సమసమాజ స్థాపన జరగాలంటే నేటి యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆయన ఆశయాలను నిత్య జీవితంలో పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, రవి, తిరుమాలేష్, బాబురావు, రమేష్, సురేష్, రాకేష్ మరియు విద్యార్థినులు కళ్యాణి, నక్షత్ర, రమ్య, అను, నిరోషా, రాణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పూలే ఆశయాలు యువతకు మార్గదర్శకం

**- చిర్ర యాకాంతం గౌడ్**

కేసముద్రం ఏప్రిల్ 11(ప్రభాత గమనం): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో శనివారం మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. విద్య ద్వారా మాత్రమే సమానత్వం సాధ్యమని, అజ్ఞానం, మూఢనమ్మకాల నుంచి బయటపడేందుకు పూలే చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. మహిళా విద్యకు ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.

## పూలే ఆశయ సాధనకు పాటుపడాలి

**సర్పంచ్ తూర్పాటి శంకరయ్య**

తొర్రూర్, ప్రభాతగమనం : మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సర్పంచ్ తూర్పాటి శంకరయ్య అన్నారు. నెల్లికుదుర్ మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో శనివారం పూలే జయంతి వేడుకలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకరయ్య, ఉప సర్పంచ్ తాళ్లపెల్లి వెంకన్న ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. విద్య ద్వారా మాత్రమే సమానత్వం సాధ్యమని, అజ్ఞానం, మూఢనమ్మకాల నుంచి బయటపడేందుకు పూలే చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. స్త్రీ విద్య కోసం పూలే దంపతులు చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. కార్యక్రమంలో కొత్తూరు విజయ్ కుమార్, జక్కుల యాకన్న, తిరుపతిరెడ్డి, గ్రామస్తులు దొడ్ల తిరుపతి, వెంకన్న, శివలాల్, ఎల్తూరి విజయ్, కారోబార్ దుబర్ల సాయిలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మక్కల రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

**- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

మహబూబాబాద్ ఏప్రిల్ 11(ప్రభాత గమనం): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను శనివారం కలెక్టర్ సందర్శించారు. మార్కెట్ కు వచ్చిన మొక్కజొన్న లను వెంటనే కొనుగోలు చేయాలని, మార్క్ ఫెడ్ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్కెట్లో సిబ్బందిని, హమాలీలను పెంచుకొని కాంటాలను చేసి లోడింగ్ చేయాలని, అవసరం ఉన్న చోట మక్కల కొనుగోళ్ల కేంద్రాలకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు. కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారని సరిత, స్థానిక తహసిల్దార్ జి. వివేక్, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ సెక్రటరీ మార్క్ హెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడెంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్/సీరోల్, ప్రభాతగమనం : "అన్నదాత సుఖీభవ" అన్నది కేవలం కాగితాలకే పరిమితమా? క్షేత్రస్థాయిలో రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామ మొక్కజొన్న రైతుల గోస చూస్తుంటే ఇదే అనిపిస్తోంది. ఆకాశమంత ఆశతో సాగు చేసిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు లేక, కనీస మద్దతు ధర దక్కక రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు రూ. 2,300 కనీస మద్దతు ధరగా నిర్ణయించినప్పటికీ, ఉప్పరిగూడెం రైతులకు మాత్రం ఆ ఫలాలు అందడం లేదు. గ్రామంలో ఐకేపీ (IKP) కొనుగోలు కేంద్రం లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. అధికారుల నిర్లక్ష్యం దళారులకు వరంగా మారింది. పంటను నిల్వ చేసుకునే సదుపాయం లేక, వర్షానికి తడిసిపోతుందనే భయంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారు. దీన్నే అదనుగా చేసుకుంటున్న దళారులు, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే చాలా తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారు.ఈ పరిస్థితిపై గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం రైతు సంక్షేమం గురించి గొప్పగా చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారుల అలసత్వం వల్ల ఉప్పరిగూడెం రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. సీరోల్ మండలంలో మొక్కజొన్న సాగు పెద్ద ఎత్తున జరిగింది. వెంటనే ఉప్పరిగూడెంలో ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ఆదివారం
12.04.2026
www.prabhatagamanam.com

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# టీఆర్పీ సింగరేణి కాలనీ అధ్యక్షుడిగా దేగవత్ రవి

- నియామక పత్రం అందజేసిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న..

హైదరాబాద్, ప్రభాత గమనం:
తెలంగాణ రాజ్యాధికార పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న తరుణంలో, సింగరేణి కాలనీ టీఆర్పీ అధ్యక్షుడిగా దేగవత్ రవిని పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నియమించారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఆర్. భావన వెంకటేష్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా రవి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దేగవత్ రవి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మల్లన్నకి, జిల్లా ఇన్చార్జ్ భవన వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కాలనీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో సింగరేణి కాలనీలో టీఆర్పీ జెండా ఎగురవేస్తానని రవి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్



రంగరాజు అనిల్ కుమార్ పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిషోర్ కుమార్ గౌడ్, కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జ్ టివిఆర్ మరియు వివిధ డివిజన్ల జనరల్ సెక్రటరీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిర్లాపురంలో వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

గార్ల, ఏప్రిల్ 11, ప్రభాతగమనం :
మండల పరిధిలోని మర్రిగూడెం పంచాయతీ తిర్లాపురం గ్రామంలో శనివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ ఉత్సవాలు శనివారం నాటి ప్రధాన కార్యక్రమంతో ముగిశాయి. ప్రముఖ వేద పండితులు రామశాస్త్రి ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠాపన పర్వం శాస్త్రోక్తంగా సాగింది. ఉదయం నుంచే వేద మంత్రోచ్చరణలతో గ్రామం మార్మోగింది. గ్రామ దేవతా మూర్తులతో పాటు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ మండల రాము గౌడ్, మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ జర్పుల లచ్చరాం నాయక్, నాయకులు జర్పుల పృథ్వీ నాయక్, గుడిపౌండర్ రాజేందర్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఎనుముల గంగ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.







## గార్ల జామా మసీదు నూతన కమిటీ ఏకగ్రీవం

- అధ్యక్షుడిగా షేక్ బుడాన్, ప్రధాన కార్యదర్శిగా రహీం ఖాన్ ఎన్నిక

గార్ల, ఏప్రిల్ 11, ప్రభాతగమనం :
గార్ల మండల కేంద్రంలోని జామా మసీదు నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మసీదు ప్రాంగణంలో సభ్యులందరూ సమావేశమై, రాబోయే కాలంలో మసీదు అభివృద్ధి, ముస్లిం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా నూతన కమిటీని ప్రకటించారు. ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా అందరి ఆమోదంతో ఈ ఎన్నిక నిర్వహించడం విశేషం.మసీదు కమిటీ అధ్యక్షుడిగా షేక్ బుడాన్ ఎంపికవ్వగా, ప్రధాన కార్యదర్శిగా ఎండీ. రహీం ఖాన్, కోశాధికారిగా ఎండీ. జుల్ఫికర్ అలీ బాధ్యతలు చేపట్టారు. మసీదు కార్యక్రమాల నిర్వహణ కోసం 20 మందితో కూడిన భారీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే కమిటీకి మార్గనిర్దేశం చేసేందుకు ఎండీ ఖదీర్ బాబా, ఎండీ హకీం, ఎండీ అబ్దుల్ ఖదీర్, ఎండీ జిలాని వంటి ఎనిమిది మంది ప్రముఖులను గౌరవ సలహాదారులుగా నియమించారు.ఉపాధ్యక్షులు: యాకుబ్ పాషా (స్టూడెంట్), ఎండీ. సలీం, ఎండీ. షబ్బీర్ ఖాన్, పఠాన్ ఇమ్రాన్. సహాయ కార్యదర్శులు: షేక్ మౌలానా (సౌదీ), షేక్ మదర్ (మేస్త్రి), షేక్ మౌలానా (మార్బుల్), షేక్ పాషా (ఎల్ఐసి). కార్యదర్శులు: షేక్ అక్బర్ బాషా (మెడికల్), ఎండీ ఈజాజ్, ఎండీ అబ్దుల్ వదూద్, ఎండీ. జాన్ ఖాన్, ఎస్.కె మునీర్, షేక్ షరీఫ్.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు షేక్ బుడాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మసీదు అభివృద్ధికి, సభ్యుల ఐక్యతకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను మసీదు కమిటీ సభ్యులు, స్థానికులు ఘనంగా అభినందించారు.

## ఫారెస్టు పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రిమాండ్

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో:
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో అటవీ శాఖ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఐలాపూర్ గ్రామానికి చెందిన కోరమ్ సూర్యనారాయణపై కేసు నమోదైంది. ఈ నెల 6వ తేదీన అక్రమంగా నిల్వ చేసిన టేకు కలపను ఏటూరు నాగారం రేంజ్ కార్యాలయానికి తరలిస్తున్న సమయంలో ఫారెస్ట్ అధికారులను అడ్డుకుని దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో తన వెంట తీసుకెళ్లిన పెట్రోల్‌ను టేకు కలపపై పోసి నిప్పంటించే ప్రయత్నం చేసినట్లు ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఎస్ఐ వెంకటేష్ దర్యాప్తు చేపట్టి, నేరం రుజువైనట్లు నిర్ధారించారు. దీంతో శనివారం సూర్యనారాయణను కోర్టులో హాజరుపరచగా, రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.



## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

వరంగల్ క్రైమ్ బ్యూరో, ప్రభాత గమనం:
భూపాలపల్లి జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సి.ఐ మల్లేష్ పర్యవేక్షణలో, ఎస్.ఐ అమూల్య సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుమట్ల గ్రామ శివారులోని పోచమ్మ గుడి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు మేస్త్రి పని కోసం గర్మిళ్లపల్లి గ్రామానికి వచ్చి, మధ్యాహ్నం సమయంలో ఎవరూ లేని సమయంలో నల్లబెల్లి రవీందర్ ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న హీరో హోండా గ్లామర్ బైక్‌ను గమనించినట్లు తెలిపాడు. బైక్ తాళం అదే వాహనం ట్యాంక్ కవర్‌లో ఉండటాన్ని చూసి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సి.ఐ మల్లేష్ మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తులను పనిలో పెట్టుకునే ముందు వారి పూర్తి వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374